పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

మూసాపేట: మూసాపేటలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. కార్యక్రమాన్ని హెచ్ఎం కృష్ణ కుమారి ప్రారంభించారు. ఆహార పదార్థాల్లో ఉన్న పోషక విలువలను విద్యార్థినుల తల్లి దండ్రులకు వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కళాశాల దిష్టిబొమ్మ దహనం

కేపీహెచ్‌బీకాలనీ: విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం దిష్టిబొమ్మను జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్, స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం దహనం చేశారు. జేఎన్‌టీయూహెచ్ ప్రధాన ద్వారం వద్ద కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాలేదని, ఆయా విద్యార్థుల హాల్ టిక్కెట్లను నిలిపివేయడం సిగ్గు చేటన్నారు..

వైద్య శిబిరానికి విశేష స్పందన

మోతీనగర్: గాయత్రినగర్‌లో జన్‌నెక్స్ పాఠశాల, లయన్స్ క్లబ్ ఆఫ్ బంజారాహిల్స్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 500 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ సీహెచ్ సత్యనారాయణ, క్లబ్ ప్రతినిధులు కైలేష్, సత్యనారాయణ రాజు, మధుబాబు, వెంకటరావు, పాఠశాల ప్రతినిధులు జితేంద్ర పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలి



మూసాపేట: ఉరుకుల, పరుగుల బిజీ జీవితంలో మానసిక ఉల్లాసం కోసం ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కూకట్‌పల్లిలోని ఎస్ఆర్‌సీ గార్డెన్‌లో డీసీపీ బాలానగర్ జోన్ పరిధిలోని 8 పోలీస్ స్టేషన్‌ల సీఐలు ఎస్ఐలు, ఏఎస్ఐ, ఇతర సిబ్బందితో ధ్యానం నిర్వహించారు. హార్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో సుమారు 155 మంది పోలీస్ సిబ్బందితో ధ్యానం చేయించారు.

పంచశీల స్కూల్‌లో...

మూసాపేటలోని పంచశీల స్కూల్‌లో ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ధ్యానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి రోజూ విద్యార్థులు ధ్యానం చేయటం ద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసిన అభిమానులు, నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ: ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కేపీహెచ్‌బీ కాలనీ రమ్యగ్రౌండ్‌లో వైఎస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వందలాది మంది అభిమానులు తరలి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శ్యామల తదితరులు పాల్గొని ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, బీఎల్ఎన్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, శేషారెడ్డి, గాలిరెడ్డి, జగదీష్ రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, గౌతం రెడ్డి, శేఖర్ రెడ్డి, అనిమిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, తిరుపతి చారి, తులసిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాలాజీనగర్‌లో.. ఐస్‌క్రీమ్ వెంకట్‌రెడ్డి, నటి శ్యామల, అభిమానులు

భరత్‌నగర్ కాలనీలో...

మూసాపేట: భరత్‌నగర్‌లోని పోచమ్మ గ్రౌండ్‌లో అభిమానులు, వైఎస్సార్ సీపీ యూత్ ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవిరెడ్డి మనోహర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, వెంకి, శేఖర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, పవన్, సాగర్, సూర్యమోహన్, సాయి, హరి తదితరులు పాల్గొన్నారు.



భరత్‌నగర్ కాలనీలో కేక్ కట్ చేస్తున్న దేవిరెడ్డి మనోహర్ రెడ్డి నాయకులు



కేక్ కట్ చేస్తున్న యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వంశీధర్ రెడ్డి

మందుల కొరత లేకుండా చర్యలు

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: బస్తీ దవాఖానాలో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ ఫేజ్ 1లోని బస్తీ దవాఖానాను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీ దవాఖానా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దవాఖానాలో బీపీ, షుగర్‌కు సంబంధించిన మందుల కొరత ఉందని వైద్యులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, పోశెట్టి గౌడ్, బి. వెంకటేష్‌గౌడ్, రాంరెడ్డి, రఘు, నరసింహారెడ్డి, హేమలత, రాజేందర్, డాక్టర్ సాయి కృష్ణ, ఏఎన్ఎం శశికళ తదితరులు పాల్గొన్నారు.



దవాఖానాలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులు

అర్హులకు పథకాలను అందించాలి

ఆల్విన్‌కాలనీ: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్‌లోని వీకర్ సెక్షన్ కాలనీ వేంకటేశ్వర నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను సీఓ పాపగౌడ్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఆన్‌లైన్‌లో ఆలస్యం లేకుండా నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కడ కడుతున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. కార్యక్రమంలో వేముల ఆంజనేయులు, జగదీష్‌గౌడ్, రాజశేఖర్, రమేష్‌రావు, బాబు, రవీంద్ర రావు, నాగార్జున, భారతి చౌదరి, తానారాం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



సర్వే పరిశీలనలో కార్పొరేటర్ రోజాదేవి రంగారావు, సీఓ పాప గౌడ్ తదితరులు



కేపీహెచ్‌బీ కాలనీ వసంత్ నగర్‌లోని బబుల్స్ ప్లే స్కూల్ వార్షిక వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. చిన్నారుల నృత్యాలు, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. - కేపీహెచ్‌బీకాలనీ

స్ప్రింగ్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మూసాపేట: కూకట్‌పల్లిలోని ఎస్‌కేఆర్ గార్డెన్‌లో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. భరత్‌నగర్ కాలనీలోని స్ప్రింగ్ స్కూల్ 1986 నుంచి 2012 చదివిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు 700 మంది విద్యార్థులు 70 మంది ఉపాధ్యాయులు, 26 బ్యాచ్‌ల విద్యార్థులు కలిసి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు.

దివ్యాంగులకు స్వెటర్ల అందజేత



ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లిలోని బాల వికాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ డిజాబుల్డ్ స్కూల్‌లో దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు శనివారం స్వెటర్లను అందజేశారు. అదేవిధంగా 11 రోజుల పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపాటి జైపాల్ హాజరై మాట్లాడారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ విద్యార్థులకు చేయూతనివ్వాలన్నారు.

గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ మృతి



నివాళులర్పిస్తున్న సిబ్బంది

మూసాపేట: కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ కె.హెచ్. రావు (51) శనివారం విధుల్లోకి వస్తుండగా మార్గమధ్యలో గుండె పోటుతో మృతి చెందాడు. జీడిమెట్లలో నివాసం ఉండే రావుకు భార్య, ఒక కూతురు ఉన్నారు. కూకట్‌పల్లి డిపోలో 14 సంవత్సరాలుగా డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డ్యూటీకి వస్తుండగా గుండెపోటు రావటంతో స్థానికులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో తోటి డ్రైవర్లు, సిబ్బంది పలువురు సంతాపం తెలిపారు. డిపోలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనాథ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు



కేపీహెచ్‌బీకాలనీ: వసంత్‌నగర్ కాలనీలోని సేవ్ ఏ లైఫ్ సేఫ్టీ ఫర్ హ్యుమానిటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాణా ప్రతాప్ కుమారుడు సూరగన శరత్ జన్మదినం సందర్భంగా యాదాద్రి జిల్లా చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథ ఆశ్రమంలో 600 మందికి శనివారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. మతి స్థిమితం లేని పేదలకు, అనాథలకు, వృద్ధులకు సేవ చేయటం సంతోషంగా ఉందన్నారు. అభిషేక పూజలు చేసి ఆలయ నిర్మాణ పనుల్లో భాగస్తులయ్యారు.